క్లుప్తంగా

సర్వే చేయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఇండోర్ స్టేడియంకు కేటాయించిన స్థలాన్ని సర్వే చేయించాలని కోరుతూ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో గురువారం వినతిపత్రాలు అందజేశారు. సర్వే నెంబర్ 171లో స్టేడియం కోసం 3.20ఎకరాల భూమిని 2012–13 సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించిందన్నారు. ప్రస్తుతం స్టేడియానికి కేటాయించిన స్థలం అన్యాక్రాంతమవుతుందని . తక్షణమే సంబంధిత స్థలాన్ని సర్వే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు చింతల తిరుమల్‌రెడ్డి, డిల్లీ శంకర్‌రెడ్డి, బత్తుల శంకర్, గంగదేవి పాండు, వక్కంటి రాజాచంద్ర, తొర్పునూరి పరమేష్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

వక్ఫ్ భూములు పరిరక్షించాలి

ఆలేరురూరల్ : వక్ఫ్ భూములను పరిరక్షించాలని కోరుతూ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష నాయకులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఎ ఎక్బాల్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, ఎజాజ్, దూపటి వెంకటేష్, జహంగీర్, అదవయ్య, తుంగ కుమార్, ఎండీ లతీఫ్, అఖిలపక్షం కో కన్వీనర్ సలీం, నవీన్, రాజేష్, సుభాష్, మజహర్, ఇబ్రహీం, రియాజ్, ఉస్మాన్, బాబా, ఇమ్రాన్, అబ్బాస్, పాషా పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండలో గల శంభులింగేశ్వర స్వామి దేవాలయ హుండీని గురువారం లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 46,5077 వచ్చినట్లుగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి చిట్టెడి వెంకట్ రెడ్డి, నల్గొండ డివిజన్ పరిశీలకురాలు వెంకటలక్ష్మి సర్పంచ్‌లు గణేష్, శ్రీను, కవిత, దేవాలయం అర్చకులు శరత్ చంద్ర, రాజు, సత్తిరెడ్డి, భారతమ్మ యాదగిరి, మారయ్య, గిరి, జగన్ పాల్గొన్నారు.

బీటీరోడ్డు వేయాలి

తుర్కపల్లి: మండలంలోని మంత్రోళ్లమామిడి నుంచి ఇబ్రహీంపూర్ వరకు బీటీ రోడ్డు వేయాలని సీపీఎం మండల కార్యాదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. గురువారం మంతోళ్లమామిడిలో ఏర్పాటు చేసిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, మాతయ్య, నర్సింహులు, కలమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ చరణ్

ఆత్మకూరు(ఎం): పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ అన్నారు. గురువారం మండలంలోని కూరెల్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎర్కల స్వామి, హెచ్ఎం శ్రీనువాస్ రెడ్డి, నవీన్‌రెడ్డి, మంద స్వామి, కొంపెల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సోమన బోయిన కళమ్మ–ఆదినారాయణ దంపతులు గురువారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా నడిగోటి గణేష్ జాతీయ నాయకుల ఫొటోలను పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రద్యుమ్నాచారి, ఉపాధ్యాయులు నర్సింహ, రాజన్‌బాబు, భద్రయ్య, సైదులు రమేష్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, శ్రీమాన్, జయప్రకాష్, సైదులు పాల్గొన్నారు.

రమణేశ్వరంలో కొనసాగుతున్న పూజలు



పూజలు చేస్తున్న రమణానంద మహర్షి

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వరంలో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివలింగాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం సిద్ధగురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 18న నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం పూర్తయ్యేదెప్పుడో?

- పదేళ్లయినా పూర్తికాని స్టేడియం పనులు
- ఇబ్బందులు పడుతున్న క్రీడాకారులు
- అందుబాటులోకి తేవాలని వేడుకోలు



అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియం

చౌటుప్పల్ : ఏళ్లు గడుస్తున్న చౌటుప్పల్‌లో నిర్మించ తలపెట్టిన ఇండోర్ స్టేడియం పనులు మాత్రం పూర్తికావడం లేదు. 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ కేంద్రానికి ఇండోర్ స్టేడియం మంజూరు చేసింది. స్టేడియం నిర్మాణానికి మొత్తం రూ. 50 లక్షలు కేటాయించింది. స్టేడియం కోసం పట్టణ కేంద్రంలోని 171సర్వేనెంబర్‌లో 3.20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించేందుకు టెండర్లను పిలిచారు. ఆ తర్వాత కొద్ది రోజులకే తెలంగాణ రాష్ట్ర ఏర్పడడం ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడంతో ఆయన చేతుల మీదుగా నిర్మాణ పనులను ప్రారంభించారు. స్టేడియం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సైతం రూ. 1.20 కోట్ల నిధులను మంజూరు చేసింది. స్టేడియం పనులు మొదలు పెట్టి పదేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు పూర్తి చేయలేకపోయారు.

ఐదేళ్లుగా నిలిచిన పనులు

చౌటుప్పల్ గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో మంజూరైన స్టేడియం నిర్మాణ పనులను మెదక్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి టెండర్ దక్కించుకున్నాడు. కానీ సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించిన కొద్ది రోజులకే పనులు నిలిపివేశాడు . స్థానికులు, క్రీడాకారులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడడంతో తిరిగి పనులు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ నష్టాలు వస్తున్నాయన్న సాకు చూపించి పనులను అర్ధాంతరంగా నిలిపివేశాడు. పనులు నిలిచిపోయి ఐదేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు స్టేడియం నిర్మాణం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. మేజర్ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారినప్పటికీ స్టేడియం నిర్మాణ పనులు సకాలంలో పూర్తవుతాయన్న విషయంలో క్రీడాకారుల్లో ఏ మాత్రం నమ్మకం కలగడం లేదు. మున్సిపాలిటీ ఏర్పడి ఐదేళ్లు కావస్తున్నా స్టేడియం విషయంలో ఒక్క అడుగు కూడా పడలేదు. అసలు ఈ మేరకు ఆలోచన చేసే నాథుడే కరువయ్యాడని పలువురు వాపోతున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఈ అంశం ప్రభుత్వం దృష్టికి వచ్చినందున ఇప్పుడైనా ఈ ఇండోర్ స్టేడియం పనులు పూర్తి అవుతాయేమోనని క్రీడాకారులు గంపెడు ఆశతో ఎదురు చూస్తున్నారు.

నిర్మాణ పనులు పూర్తిచేయాలి



యువత, విద్యార్థులకు అవసరమైన ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలు చౌటుప్పల్‌లో లేవు. దీంతో ఆటలు ఆడలేని పరిస్థితులు నెలకొన్నాయి. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేనితనంతో స్టేడియం పనులు ప్రారంభించి పదేళ్లు అవుతున్న ఇప్పటికీ పూర్తి కావడం లేదు. ఇప్పటికైన అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి స్టేడియాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాం.

–చింతల తిరుమల్‌రెడ్డి, షటిల్ క్రీడాకారుడు

స్టేడియాన్ని అందుబాటులోకి తీసుకురావాలి



పట్టణ కేంద్రంలో క్రీడాకారులకు ఇండోర్ స్టేడియం ఎంతో అవసరం ఉంది.ఇ ఈ విషయాన్ని గుర్తించిన మేము సంఘంగా ఏర్పడి స్టేడియం మంజూరు కోసం అప్పట్లో పోరాటాలు చేసి స్టేడియాన్ని మంజూరు చేయించాం. స్టేడియం మంజూరై పదేళ్లు అవుతున్నా ఇంకా నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. స్టేడియాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాం.

– చిరందాసు ధనుంజయ్య, షటిల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు

త్వరలో పనులు పూర్తి చేయిస్తా



మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులకు తానే శంకుస్థాపన చేశాను. కొన్ని రకాల కారణాలతో పనులు పూర్తి కాలేదు. ఇటీవలే ఇండోర్ స్టేడియాన్ని సందర్శించాను. నిర్మాణ పనులను పూర్తి చేయించి వినియోగంలోకి తెప్పిస్తాం. ఇందుకు అవసరమైన నిధులను సైతం తీసుకువస్తాం. ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడాను. ఇచ్చిన మాట ప్రకారంగా క్రీడాకారులకు స్టేడియాన్ని అందుబాటులోకి తెస్తాను.

– కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే

కనులపండువగా కల్యాణ మహోత్సవం



రామన్నపేట : కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్వామివారి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. చౌదరిమెట్టు మల్లేశాచార్యులు, చెన్నోజు దైవాదీనం అర్చకబృందం వారు గణపతి నవగ్రహపూజల అనంతరం ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. గాయత్రీ ధారణ, మాంగల్యధారణ, తలంబ్రాలు పోసే ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ కూరెళ్ల నర్సింహాచారి–పావని దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, మాజీసర్పంచ్‌లు తాళ్లపల్లి సత్తిరెడ్డి, నరసింహ, వీరాచారి, రమేష్, నర్సింహాచారి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నగుట్టపై ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో గణపతి, స్వస్తివాచన కలశస్థాపన పూజలు నిర్వహించారు. మూలనక్షత్రయుక్త మేషలగ్న శుభ ముహూర్తమున యంత్రస్థాపనచేసి ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ గుత్తా నర్సింహరెడ్డి, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, ధ్వజస్తంభ దాత కెనరాబ్యాంక్ సీజీఎం కేహెచ్ పట్నాయక్, ఆలయచైర్మెన్ కొండ మల్లయ్య, డైరెక్టర్లు కడారి భిక్షమయ్య, నర్సింహ, నారపాక రాజు, బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కడారి స్వామియాదవ్, నాయకులు మందడి శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, అంతటి రమేష్, కొండ బుచ్చిబాబు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని లింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి అగ్ని గుండాల మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, సర్పంచ్ గణేష్‌యాదవ్, ఆలయ చైర్మన్ బస్వారెడ్డి, ఈఓ నరేందర్‌రెడ్డి, సీఐ వెంకటయ్య, ఎస్ఐ సైదులు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

రామన్నపేట : ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వేతనాలను చెల్లించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. గురువారం ఎన్నారం గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్లివాడ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆమె వెంట మండల అధ్యక్షుడు మేడి సంతోష్, నర్సింహ, శాంతికమార్, రమేష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మోటకొండూర్ : మాట్లాడుతున్న భాస్కర్

మోటకొండూర్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన పాదయాత్ర గురువారం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, పైళ్ల గణపతి, తునికి మహేష్, వినోద్, పాలడుగు సుధాకర్, జగదీష్, దాసరి పాండు, కల్లూరి మల్లేశం, పొట్ట యాదమ్మ, గోసంగి రమేష్, ఆడెపు స్వామి, కొల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని.. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలువురు సీపీఐ, సీఐటీయూ నాయకులు అన్నారు. ఈ నెల 12న సీఐటీయూ నాయకులు చేపట్టిన పాదయాత్ర గురువారం ఆలేరు పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, దూపటి వెంకటేష్, మల్లేషం, సీఐటీయూ నాయకులు రాజు, నాగరాజు, బడ్డెమాన్ విప్లవ్, నరేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

భూదాన్‌పోచంపల్లి : ఆరోగ్య తెలంగాణే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణకేంద్రంలో ఆరో వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ కర్నాటి రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, రావుల శ్రీను, డాక్టర్ ఉమారాణి, మేనేజర్ శ్రీనివాసుల స్వామి, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్, వైద్య సిబ్బంది లక్ష్మణ్, అనురాధ, రామాంజనేయులు, సత్యనారాయణ, హరిశంకర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రాస్తారోకో



ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వలిగొండ : వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న 10 గంటలు కూడా నాణ్యమైన విద్యుత్‌ను ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తి రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, పలుసం సతీష్, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, బత్తిని లింగయ్య, సహదేవ, పల్లెర్ల సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన ఏ.భానుకు మంజూరైన రూ.1.75 లక్షల ఎల్ఓసీని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ బండమీది మల్లేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సుర్కంటి నవీన్ రెడ్డి, వల్లందాసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చేలా నిర్ణయాలు

ఆలేరురూరల్ : కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చేలా నార్మక్ మదర్ డెయిరీ నిర్ణయాలు ఉన్నాయని శారాజీపేట మదర్ డెయిరీ చైర్మన్ బత్తుల నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నార్మక్ మదర్ బోర్డ్‌లో తీసుకున్న నిర్ణయాలు సన్న, చిన్నకారు రైతులకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. పశువులకు దాన రైట్లు పెరిగినందున రైతులకు గిట్టుబాట అయ్యే విధంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఎం ఎజాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

వలిగొండ : మండలంలోని అరూర్ బీసీ కాలనీ సమీపంలో స్థానిక బీజేపీ రాష్ట నాయకుడు సీఎస్ రెడ్డి, బద్దం మహేందర్ రెడ్డి, బద్దం మనోహర్ రెడ్డిల సహకారంతో నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి, పరమేష, ముత్యాలు,బుర్ర మల్లేశం, వేముల నర్సింహ,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత

రామన్నపేట : మండలంలోని రామన్నపేట–సిరిపురం గ్రామాల మధ్య రోడ్డు వెంట ఉన్న గుంతలను గురువారం సిరిపురం సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్‌లు పూడ్చివేయించారు. కంపచెట్లను జేసీబీ సాయంతో తొలగించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్ కుమార్‌రెడ్డి, ఏళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేరిమాయాడి ఉత్సవాలు

తుర్కపల్లి: సంత్ సేవాలాల్ జయంతిని పురస్కారించుకుని గురువారం మేరిమాయాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, సంత్‌సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ధరావత్ హరినాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, సర్పంచ్‌లు లాలితశంకర్‌నాయక్, బిచ్చునాయక్, సురేశ్‌నాయక్, నాయకులు రవినాయక్, భాస్కర్ నాయక్, లక్ష్మన్‌నాయక్, హరినాయక్, శ్రీనివాస్‌నాయక్, నర్సింహులు నాయక్, రమేశ్ నాయక్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు



భువనగిరి : కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న పీవీ శ్యాంసుందర్‌రావు



తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న హరిశంకర్ గౌడ్

భువనగిరి : రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని హన్మాన్‌వాడలో ఏర్పాటుచేసిన ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. శక్తి కేంద్రం అధ్యక్షుడు యాట వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్‌గుప్తా, నాయకులు పట్నం కపిల్, రమేష్, నగేష్, శివ, కిరణ్, మల్లేష్, నాగరాజు, దశరథ, కుమార్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళనను ప్రభుత్వం విస్మరించింది

భూదాన్‌పోచంపల్లి : మూసీని ప్రక్షాళనను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు విమర్శించారు. గురువారం భూదాన్‌పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో నిర్వహించిన ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంద్రియాల – జంపల్లి వాగుపై బ్రిడ్జికి శంకుస్థాపన చేసి ఏళ్లు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో శక్తికేంద్రం ఇన్‌చార్జ్ చింతల రామకృష్ణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కార్నర్ మీటింగ్ అసెంబ్లీ కోఆరినేటర్ రాచకొండ కృష్ణ, బూత్ కమిటీ అధ్యక్షులు ఎర్ర విక్రమ్, చింతల ఉపేందర్, బంటు శ్రీశైలం, కిసాన్‌మోర్చ జిల్లా కార్యదర్శి కేసారం కృష్ణారెడ్డి, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీల, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ మునునూరి యాదగిరి, మండల నాయకులు ఎర్ర లక్ష్మణ్‌గౌడ్, పల్లెకాడి బస్వయ్య, సందెన బాలనర్సింహ, చేరాల లింగయ్య, గోదాసు లింగస్వామి, పంతంగి వినయ్‌చారి, భానుచందర్, జగదీశ్వర్, పవన్, పెద్దిరెడ్డి నర్సింహ పాల్గొన్నారు.

ఎన్నికలు వస్తేనే ఉద్యోగ నోటిఫికేషన్లు

తుర్కపల్లి : ఎన్నికలు వచ్చినప్పుడే నిరుద్యోగ యువతను మభ్య పెట్టేందుకు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తారని, ఎలక్షన్లు ముగిస్తే సీఎం కేసీఆర్‌కు వాటి ప్రస్తావనే గుర్తుకురాదని బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ విమర్శించారు. మండలం లోని పెద్దతండ గ్రామంలో రుస్తాపూర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ ర్యాకల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజు గౌడ్, కిసాన్ మెర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, గోనె స్వరూప, రుస్తాపూర్ సర్పంచ్ వంకరి లావణ్య నారాయణ ,పడాల శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు రాము నాయక్, సురేష్, గణేష్ , భాస్కర్ యాదవ్, లావణ్య, అశోక్ కుమార్, చైతన్య రెడ్డి, చంద్రారెడ్డి, రాజు నాయక్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

గుండాల : రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని అనంతారంలో ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించా రు. శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్ కోటారి రుద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బీరప్ప , వెంకట్‌రెడ్డి, ఎల్లయ్య , మదన్, మోహన్‌రెడ్డి , రమేష్ నర్సిహ, పద్మ యాదిరెడ్డి విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

కాషాయ జెండా ఎగరడం ఖాయం

ఆలేరురూరల్ : వచ్చే ఎన్నికల్లో ఆలేరు గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, తునికి దశరథ, పత్తి రాములు, ఎగ్గిడి సిద్దులు, భాస్కర్, గంగేష్, రాజు, జాహంగీర్, రమేష్, శ్రీనివాస్, అయిలి సందీప్, ఆంజనేయులు, మల్లయ్య, సుభాష్, నరసింహరెడ్డి, తెరాల రాజేశ్వర్, కిషన్, హనుమంతు, చంద్రయ్య, సంపత్, భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలి

మోత్కూరు : దీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలని మోత్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హేమంత్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో బీపీ, షుగర్ రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కె.కుమారస్వామి, గుర్రం కవిత, ఏఎన్ఎం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు అందజేస్తున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ పల్లె ఇందిర బాల్ నర్సింహ అన్నారు. మండలంలోని తిమ్మాపూర్‌లోని జెడ్పీ హైస్కూల్‌కు లేడీస్ సర్కిల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం 50 డెస్క్ బెంచీలను బహూకరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ చైర్ పర్సన్ ఆంచల్ గుప్త, సంస్థ ప్రాజెక్ట్ కన్వీనర్ సోనాల్, సభ్యులు హర్ష, గురుప్రియ, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, హెడ్మాస్టర్ మాలతి, శ్రీహరి అయ్యంగార్, భాస్కర్, జగదీష్, బాలనర్సింహ పాల్గొన్నారు.

గోవింద్ క్షేత్రంలో పీవీ పూజలు

భువనగిరి : పట్టణంలోని శ్రీరాంనగర్‌లో గల గోవింద్ క్షేత్రంలోని శ్రీ సీతారాముల, శ్రీ భూవరాహ స్వామి , శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చందా మహేందర్ గుప్తా, నాయకులు ఉన్నారు.

అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని వినతి

బీబీనగర్: అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీ పీ జిల్లా అధ్యక్షుడు అతహార్, శ్రవణ్‌కుమార్, వెంకటేష్, సాయినివాస్, సోహెల్, రాకేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం తహసీల్దారు పద్మ సుందరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, భారతమ్మ, అమృత, రమాదేవి, కమల, జ్యోతి, సుజాత, గౌతమి, హేమలత, పిట్టల శంకర్, ఉడుత మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక రేణుకరాజు దంపతుల చిన్న కూతురు అర్చన అనారోగ్యంతో బాధపడుతుంది. గురువారం మోత్కూరు రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు కంచర్ల అశోక్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట రమేష్, మల్లేషం, నాగయ్య, సోంమల్లు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన ఇంజ మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వారి కుటుంబానికి 2000–21 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం రూ. 20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో శేఖర్, బాలరాజు, సత్యం, వెంకటేశం, కరుణాకర్, లింగ యువరాజు, శంకర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ స్వీపర్ జూపల్లి సత్యనారయణ మృతి చెందాడు. ఎస్ఎంసీ చైర్మన్ బేతాల యాదగిరి గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 5వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.

మంత్రి హరీశ్‌రావుకు సన్మానం

యాదగిరిగుట్ట : పట్టణంలో వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేయడానికి గురువారం యాదగిరిగుట్టకు వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును పలువురు బీఆర్ఎస్ నాయకులు గజమాలతో సన్మానించారు. మంత్రిని సన్మానించి న వారిలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ మాజీ చై ర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, వెంకటయ్య, ము న్సి పల్ చైర్ పర్సన్ సుధాహేమేందర్ గౌడ్, శ్రీని వాస్ గౌడ్, నరహరి, వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

మోత్కూరు : దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని జాగృతి యూత్ జిల్లా కో కన్వీనర్ సకినాల వివేక్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొండగట్టు పుణ్య క్షేత్రానికి సీఎం కేసీఆర్ నిధులు కేటాయిస్తానని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత పుణ్య క్షేత్రాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.


బ్రహ్మోత్సవాలు ప్రారంభం



విమానగోపురానికి పూజలు చేస్తున్న భక్తులు

సంస్థాన్ నారాయణపురం : సంస్థాన్ నారాయణపురంలోని ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అ ఖండ దీపారాధన, కలశస్థాపన, గణపతి పూజ, పంచాచార్య పూజ, పుణ్యావాచనం, ధ్వజారోహణం , జెండా పూజలను చేశారు. అంతక ముందు విమాన గోపురానికి పూజలు నిర్వహించారు. అనంతరం నందీశ్వర పూజ, రుద్రాభిశేకం చేశారు. తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాదయ్య, సతీష్, శ్రీనివాస్, సీతారాంరెడ్డి, గిరి, జనార్దన్‌రెడ్డి, ఉమాశంకర్, రాజయ్య, రాములు, రమేష్, లింగస్వామి తదితరులున్నారు.

వంగపల్లిని సందర్శించిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు



నర్సరీని పరిశీలిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామాన్ని గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సందర్శించారు. గ్రామంలోని నర్సరీలు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సునంద, డీఎల్‌పీఓ సాధన, యాదగిరి, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్, సర్పంచ్ కానుగు కవిత బాలరాజ్ గౌడ్, ఉపసర్పంచ్ రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మానిక తదితరులు పాల్గొన్నారు.